ఖమ్మం లో ఏకైక ఎండోక్రైనాలజిస్ట్ మరియు మహిళా ఫిజిషియన్ హాస్పిటల్
కావ్య హాస్పిటల్స్
ఎమర్జెన్సీ & మల్టీస్పెషాలిటీ హాస్పిటల్
MEDCIS
ఇం.నెం. 9-1-193/194, పులిపాటి ప్రసాద్ కాంప్లెక్స్, ఓవర్‌బ్రిడ్జి ప్రక్కన, స్టేషన్ రోడ్, ఖమ్మం.
మెగా హెల్త్ క్యాంప్
నేడే బుక్‌చేసుకోండి వెల్‌నెస్ హెల్త్ ప్రొఫైల్

డా॥ కావ్యచంద్ యాలముడి
కన్సల్టెంట్ ఫిజీషియన్ & ఎండోక్రైనాలజిస్ట్

THYROID PROFILE (3)
Ultrasensitive TSH (UTSH)
Total Thyroxine (T4)
Total Trilodothyronine (T3)
LIPID PROFILE (10)
Total Cholesterol
HDL Cholesterol - Direct
LDL Cholesterol - Direct
LDL/HDL Ratio
Non-HDL Cholesterol
TC/HDL Cholesterol Ratio
Triglycerides
VLDL Cholesterol
HDL/LDL Ratio
Trig/HDL Ratio
LIVER PROFILE (12)
Alkaline Phosphatase
Bilirubin - Direct
Bilirubin - Total
Bilirubin - Indirect
Gamma Glutamyl Transferase
Protein - Total
Serum Albumin
Serum Globulin
SGOT (AST)
SGPT (ALT)
Serum Albumin/Globulin Ratio
SGOT/SGPT Ratio
KIDNEY PROFILE (8)
Blood Urea Nitrogen (BUN) /Creatinine Ratio
Blood Urea Nitrogen (BUN)
Calcium
Est. Glamerular Filtration Rate (eGFR)
Serum Creatinine
Uric Acid
Urea (Calculated)
Urea/SR. Creatinine Ratio
IRON DEFICIENCY PROFILE (4)
Total Iron Binding Capacity (TBC)
% Transferrin Saturation Iron
Unsat. Iron-binding Capacity
SERUM ELECTROLYTES (2)
Sodium
Chloride
DIABETES PROFILE (2)
HbA1c
Average Blood Glucose (ABG)
CBC (24)

2వ వార్షికోత్సవం సందర్భంగా
69 టెస్ట్‌లు
~~6,999/-~~
కేవలం 799/- లకే
Vitamin D - Rs 500
Vitamin B12 - Rs 500
ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు
క్యాంప్ తేది : 11-02-2024 ఆదివారం
స్థలం : కావ్య హాస్పిటల్స్
సమయం: ఉ॥ 6-00 గం॥ల నుండి మ॥ 3 గం॥ల వరకు
సెల్ : 9704617383, 9603202799, 8886565498
ఛైర్మన్: రవీందర్ యాలముడి, Contact 7013911469

కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్
శుక్రవారం 09, ఫిబ్రవరి 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ


## నేలకొండపల్లిలో అర్ధరాత్రి
# పోలీసుల హైడ్రామా



- పోలీసుల అదుపులో టీఆర్ఎస్ నేత ఇంటూరు శేఖర్
- పోలీస్ స్టేషన్ ముట్టడించిన టీఆర్ఎస్ శ్రేణులు
- అర్ధరాత్రి 4 గంటల పాటు బిఆర్ఎస్ ఆందోళన
- ఇంటూరు శేఖర్ పై పలు సెక్షన్లతో కేసు నమోదు
- కాంగ్రెస్ నాయకులకు అధికారం శాశ్వతం కాదు
- టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ తాతా మధు

5 లో



## అక్రమ అరెస్టులతో బిఆర్ఎస్‌ను
# అడ్డుకోలేరు



- కేసులు పెడితే సహించేదే లేదు..
- ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర, కందాళ

5 లో

## పార్లమెంట్ చారిత్రక ఘటనల్లో భాగస్వామ్యం కావడం
# నా అదృష్టం..!



- ఇదంతా కేసీఆర్ వల్లే సాధ్యమైంది
- మరో అవకాశం ఇస్తే మళ్లీ.. మీ ముందుకు
- రాజ్యసభ లో ఎంపీ వద్దిరాజు వీడ్కోలు ఉపన్యాసం

న్యూఢిల్లీ బ్యూరో, కెరటం న్యూస్: రాజ్యసభ సభ్యుడిగా తన పదవీ కాలంలో.. చరిత్రలో శాశ్వతంగా నిలిచి పోయే పలు ఘటనల్లో భాగస్వామ్యం కావడం తన అదృష్టమని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. ఇలాంటి అదృష్టం కల్పించిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ఆజన్మాంతం మిగతా 2లో..



# బతికినంత కాలం విలువలతో జీవించారు

తొట్టెంపూడి వెంకట సుబ్బారావు సంస్మరణ సభలో ఎంపీ నామ నాగేశ్వరరావు

4 లో

## పార్లమెంట్ చారిత్రక ఘటనల్లో భాగస్వామ్యం కావడం నా అదృష్టం..!

(మొదటిపేజీ తరువాయి..)

రుణపడి ఉంటానని చెప్పారు. గురువారం రాజ్యసభ లో పదవీకాలం పూర్తయ్యే సభ్యులకు సభ వీడ్కోలు పలికింది. రిటైరయ్యే సభ్యులందరికీ.. చైర్మన్ జగదీప్ ధన్ ఖడ్ మాట్లాడే అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ముగింపు ఉపన్యాసం ఇచ్చారు. తమ పార్టీ అధినేత కేసీఆర్ కు ధన్యవాదాలు తెలుపుతూ తన ఉపన్యాసాన్ని మొదలు పెట్టిన రవిచంద్ర.. పదవీకాలంలో సహకరించిన అప్పటి, ప్రస్తుత రాజ్యసభ చైర్మన్లు వెంకయ్య నాయుడు, జగదీప్ ధన్ ఖడ్, పార్లమెంటరి పార్టీ నేత కే. కేశవరావు, పెట్రోలియం సహజవాయువు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ రమేష్ బిధూరి తదితరులకు రవిచంద్ర కృతజ్ఞతలు చెప్పారు. సభలో ఆయన మాట్లాడుతూ.. ఇరవై నెలల తన పదవీకాలంలో అటు పాత పార్లమెంట్, ఇటు కొత్త పార్లమెంట్ భవనాల్లో కూర్చునే అవకాశం దొరకడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు ఇదే సమయంలో రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఎన్నికలు రావడం.. అందులో ఓటు వేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. అనేక దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న.. మహిళా రిజర్వేషన్ బిల్లు పై ఇక్కడే ఇదే సభలో మా పార్టీ తరపున మాట్లాడే అవకాశం రావడం చారిత్రక సంఘటనగా భావిస్తున్న. ఆంధ్ర ప్రదేశ్ పునర్విభజన చట్టంలోని.. సమ్మక్క- సారలమ్మ గిరిజన యూనివర్సిటీ నా హయాంలో మంజూరు కావడం మరిచిపోలేని నేపథ్యం..అదే చట్టంలో పేర్కొన్న విధంగా.. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ లోని ఏదైనా ఒక సాగునీటి ప్రాజెక్టు కు జాతీయ హెూదా కల్పించాలని, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు కర్మాగారం హామీల అమలుపై దృష్టి సారించాలని.. బీసీ రిజర్వేషన్ బిల్లును అమలు పర్చాలని ప్రధాని నరేంద్ర మోడీ ని కోరారు. కేంద్రం నుంచి నిధుల మంజూరులో రాష్ట్రానికి సంపూర్ణ సహకారం అందించాలని విజ్ఞప్తి చేస్తూ చివరలో అధినేత కేసీఆర్ మళ్లీ తనను ఆశీర్వదిస్తే ఇదే సభలో తిరిగి అడుగిడుతానని ఆశాభావం వ్యక్తం చేస్తూ వద్దిరాజు రవిచంద్ర తన ఉపన్యాసాన్ని ముగించారు.

## రేపు సిపిఐ జిల్లా కౌన్సిల్

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఖమ్మంజిల్లా సమితి సమావేశం ఈనెల 10న శనివారం ఉదయం 10 గంటలకు ఖమ్మం సిపిఐ కార్యాలయంలో ప్రారంభమవుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తెలిపారు. సమకాలిన రాజకీయాలు, పార్టీ కార్యాచరణ, ప్రజా సంఘాల నిర్మాణం తదితర అంశాలను కౌన్సిల్ సమావేశంలో చర్చించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు తదితరులు పాల్గొంటారన్నారు.

# అందరికి ఆదర్శప్రాయుడు మంచికంటి

- సిపిఎం జిల్లా కార్యాలయంలో ఘనంగా 29వ వర్ధంతి సభ
- ఖమ్మం నగరంలో మంచికంటి రాంకిషన్ రావు విగ్రహాన్ని ప్రతిష్ఠించాలి
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి :** ప్రజలకు, కమ్యూనిస్టులందరికి ఆదర్శప్రాయుడు మంచికంటి రాంకిషన్‌రావు అని, ఆయన విగ్రహాన్ని ఖమ్మం నగరంలో ప్రతిష్ఠించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు కొనియాడారు. స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయం నందు గురువారం తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ శాసన సభ్యులు అమరజీవి కామ్రేడ్ మంచికంటి రాంకిషన్‌రావు 29వ వర్ధంతి సభ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్ అధ్యక్షతన జరిగింది. ముందుగా పొన్నం వెంకటేశ్వరరావు మంచికంటి చిత్రపటానికి పూలమాల వేసి విప్లవ జోహార్లు అర్పించారు. అనంతరం పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం నియోజకవర్గ ప్రజల మనసులో సుస్థిర స్థానం సంపాదించి 3సార్లు శాసన సభ్యుడుగా గెలిచిన మంచికంటి రాంకిషన్‌రావు సేవలు, అంకిత భావం కనపరుస్తూ, పేదల పట్ల తనకు వున్న యావదాస్తులను మొత్తం పేదల ప్రజల అభివృద్ధి కోసం త్యాగంచేసిన గొప్ప వక్తి అని తెలిపారు. ప్రజలే తన ఆస్థిగా భావించి, పేద ప్రజల కోసం సర్వం దారపోసిన మహనీయుడు మంచికంటి వర్ధంతిని పురస్కరించుకొని, వారి సేవలను గుర్తు చేసుకుంటూ ఖమ్మం నగరంలోని కొత్త బస్టాండ్ సెంటర్‌లో బైపాస్ రోడ్డుపై వారి విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని సిపిఎం ఖమ్మం జిల్లా కమిటి ప్రభుత్వాన్ని కోరుతుంది. ఖమ్మం నియోజకవర్గ ప్రజలకు మంచికంటి రాంకిషన్ రావు జ్ఞాపకార్థం స్థానిక మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్, అన్ని రాజకీయ పార్టీల వారు విగ్రహ ప్రతిష్ఠకు మద్దతు పలకాలని కోరారు. నాడు తెలంగాణ సాయుధ పోరాటంలోనూ నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా దళాలు నడిపి పేద ప్రజలను, దొర గడీల నుండి విముక్తి చేసిన గొప్ప పోరాట ధీశాలి అని అన్నారు. నాడు కమ్యూనిస్టు ఉద్యమంపై కాంగ్రెస్ దాడులు జరుగుతున్నా ఎదురొడ్డి ముందు నిల్చి పోరాడిన గొప్ప యోధుడన్నారు. పార్టీ నిర్ణయం చేసిన వెంటనే తనకు ఉన్న 600 ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచిపెట్టిన ప్రజా నాయకుడని, భూస్వామ్య కుటుంబంలో పుట్టినా, పేద ప్రజల పక్షాన చివరి వరకు పోరాడిన వ్యక్తి అన్నారు. శాసన సభ్యునిగా నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం శానససభలోనూ, ప్రభుత్వంపై పోరాడిన వ్యక్తి అన్నారు. అలాంటి కామ్రేడ్ స్ఫూర్తితో పార్టీపై విశ్వాసాన్ని ఉంచి ప్రజా సమస్యలపై మరింత ఉద్యమించాలన్నారు. ఈ సభలో పార్టీ రాష్ట్ర కమిటి సభ్యులు సుబ్బారావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండి రమేష్, వై.విక్రమ్, జిల్లా కమిటి సభ్యులు వాసిరెడ్డి వరప్రసాద్ , ఆర్ ప్రకాష్, షేక్ బషీరుద్దీన్, నాయకులు బోడపట్ల సుదర్శన్, బివికె సభ్యులు జాన్, రామారావు, అఫ్జల్, శ్రీమనారాయణ, నెల్లూరి వీరబాబు, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## దుస్తులు పంపిణీ చేసిన మల్లు నందిని

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర నియోజక వర్గం ఖాజీపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ లో సత్యసాయి సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు దుస్తులు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక ప్రణాళిక విద్యుత్ శాఖల మంత్రివర్యులైన మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ ఖమ్మం పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మల్లు నందిని విక్రమార్క చేతులు మీదుగా విద్యార్థులకు దుస్తుల పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొనటం చాలా సంతోషం కలిగించి ంది అని సత్యసాయి సేవా సంస్థ సేవా సంస్థ చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయం అని తెలిపారు. కళాశాల యాజమాన్యం కోరిన విధంగా ప్రభుత్వం తరపున మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని చెప్పారు వారితో పాటు వివిధ హెూదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రజాప్రతి నిధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.











## స్టీల్ షాపును ప్రారంభించిన మల్లు నందిని

**మధిర (వైరా), కెరటం న్యూస్ ప్రతినిధి:** వైరా నియోజకవర్గ కేంద్రంలో కొప్పురావూరి స్టీల్ షాపును ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక ప్రణాళిక విద్యుత్ శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ ఖమ్మం పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు శ్రీమతి మల్లు నందినివిక్రమార్క పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం షాపు యజమాని కొప్పురావూరి శబరినాథ్ కు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు అనంతరం శబరినాథ్ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. వారితో పాటు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, వివిధ హెూదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమానికి యువ కుటుంబాలను దూరం చేయకండి

- కొత్త రేషన్ కార్డులు ఇవ్వండి
- సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ :** తెలంగాణలో ఏర్పడి న కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయనున్న ఆరు గ్యారెం టీలతో పాటు ఇతర సంక్షేమ పథకాలకు యువ కుటుం బాలను దూరం చేయవద్దని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నూతన రేషన్ కార్డులను ఇవ్వలేదని రేషన్ కార్డుల ఆధారంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తే ఖమ్మంజిల్లాలోనే దాదాపు 80వేల యున కుటుం బాలు సంక్షేమానికి దూరమయ్యే ప్రమాదం ఉందని ఆయన ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చారు. ఈ మేరకు గురువారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. పెళ్లయిన వారి పేర్లను ఉమ్మడి కుటుంబం నుంచి తొలగిస్తేనే అప్పటి ప్రభుత్వం నూతన రేషన్ కార్డులను జారీ చేస్తామని ఉమ్మడి కుటుంబంలో పేర్లు ఉంటే రేషన్ కార్డులు రావని చెప్పడంతో చాలా మంది కొత్తగా పెళ్లయిన వారు పాత కార్డులలో పేర్లను కొలగించుకు న్నారని ప్రసాద్ తెలిపారు. ఇప్పుడు కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను అమలు చేసే ముందు అర్హులైన వారికి రేషన్ కార్డులను జారీ చేయాలని సిపిఐ విజ్ఞప్తి చేస్తుం దని ప్రసాద్ తెలిపాడు. దశాబ్ద కాలంలో ఖమ్మంజిల్లాలో లక్ష కుటుంబాలు ఏర్పడినట్లుగా ప్రాథమిక సమాచారం ఉందని ప్రసాద్ తెలిపారు. సంక్షేమ పథకాలలో వివక్ష కు తావివ్వకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు లు అందించాలన్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు ద్వా రా ఖమ్మంజిల్లాలో రెండున్నర లక్షల ఎకరాలు సాగవు తుందని ఈ ఏడాది యాసంగి సాగు చేయలేదన్నారు. కానీ అక్కడక్కడ సాగు చేసిన పంటలను కాపాడడంతో పాటు వేసవి నీటి కొరతను దృష్టిలో ఉంచుకుని చెరువులు, కుంటలు నింపాలని మిషన్ భోగీరథకు సంబంధించి త్రాగునీటిని అందించే పాలేరు, వైరా, లంకాసాగర్ తదితర మీడియం ప్రాజెక్టులను నింపాలని ప్రసాద్ డిమాండ్ చేశారు.

## ఇల్లందు యూబీఐ మేనేజర్ పై ఫిర్యాదు

### రైతులను ఇబ్బంది పెడుతున్నట్టు ఆర్ ఎంకు ఫిర్యాదు చేసిన గుమ్మడి



కారేపల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి: ఇల్లందు యూనియన్ బ్యాంకు మేనేజర్ లోహిత్ పై ఖమ్మం యూనియన్ బ్యాంక్ రీజినల్ మేనేజర్ మహేందర్ రెడ్డి కు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య ఎంపీటీసీ అజ్మీరా బిచ్చ కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు రీజినల్ మేనేజర్ కు వివరిస్తూ ఇల్లందు యూనియన్ బ్యాంకు మేనేజరు ఇతర మండలాలకు సంబంధించిన సుమారు 800 మంది రైతులకు పంట రుణాలు ఇచ్చారని ఇల్లందు మండలానికి చెందిన 75 మంది రైతులకు మాత్రమే లోను ఇచ్చారని తెలియజేశారు. గతంలో ఏ బ్యాంకు మేనేజర్ కూడా రైతులను ఈ విధంగా ఇబ్బంది పెట్టలేదని వెంటనే ఇల్లందు యూనియన్ బ్యాంకు మేనేజర్ పై చర్యలు తీసుకొని సకాలంలో అర్హులైన రైతులందరికీ లోన్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతుసంఘం జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న పార్టీ జిల్లా నాయకులు రేస్ సుభాష్ చంద్రబోస్ ఇల్లందు పట్టణ కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి పార్టీ పట్టణ నాయకులు గుండాల వెంకన్న పాల్గొన్నారు.

## ఉచిత విద్యుత్ పథకం అందేలా కృషి చెయ్యాలి



కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో భాగంగా 200 యూనిట్ల లోపు కలిగి ఉన్న ప్రతి పేదవాడికి విద్యుత్ ఉచితంగా అందాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పేదవాళ్లకు పథకం వర్తించేలా వారి ఆదేశాల మేరకు గార్ల మండలంలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండా వెంకట్ రెడ్డి గార్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహకఅధ్యక్షుడు తాళ్లపల్లి కృష్ణా గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. స్థానిక గార్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రవేశపెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం భవిష్యత్తులో మరిన్ని పథకాలకు శ్రీకారం చుట్టనుందని గార్ల మండలంలోని విద్యుత్ వినియోగదారులు అందరు కూడా ప్రతి ఒక్కరు తమ ఆధార్ కార్డు రేషన్ కార్డు ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న రసీదును మీటర్ రీడింగ్ తీసే వారికి చూపించి ఉచిత విద్యుత్కు అర్హులైన కృషి చేయాలని అలాగే ఎవరైతే ఈనెల 5వ తారీకు ముందు కరెంటు బిల్లులు తీసుకున్నవారు లేదా విద్యుత్ అధికారులకు సంబంధిత దస్తావేజులు సమర్పించని వారు స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ లో లేదా గార్ల మేజర్ పంచాయతీ ఆఫీసులో అందుబాటులో ఉన్న విద్యుత్ శాఖ అధికారులకు అందించవలసిందిగా వారు కోరారు. ఈ సమావేశంలో గార్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆడెపు వెంకటేశ్వర్లు, మాజీ వార్డు సభ్యులు కోల కుమార్ గౌడ్, బానోత్ హతిరామ్, పిల్లలమర్రి వీరస్వామి, బొద్దు నరసింహారావు, కొండ్రు జయరాజ్, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# గార్లలో సిపిఎం ఆందోళన



కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి: కేరళలోని వామపక్ష ప్రభుత్వంపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ విధానం నశించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా కేరళ రాష్ట్ర ప్రభుత్వంపై మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ విధానాన్ని నిరసిస్తూ హైదరాబాదు లో జరిగిన సంఘీభావ ధర్నాకు మద్దతుగా గురువారం స్థానిక నెహ్రూ సెంటర్లో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కేరళ ప్రభుత్వం పై గత కొంతకాలంగా కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం కక్ష పూరిత,అణిచివేత ధోరణి అవలంబిస్తుందని ఆవేదన వెలిబుచ్చారు. విపక్ష రాష్ట్ర ప్రభుత్వాల పట్ల కేంద్ర ప్రభుత్వం విద్వేషాపూరిత వైఖరిని అనుసరించడం సరికాదని హితవు పలికారు. రాష్ట్ర ప్రభుత్వాలకు అండగా ఉండాల్సిన కేంద్ర ప్రభుత్వం నిర్బంధ, నిరంకుశ వైఖరి అవలంబించడం బిజెపి ప్రభుత్వ నిరంకుశ వైఖరి కి నిదర్శనం అన్నారు. వామపక్ష ప్రభుత్వం పై కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ధోరణి మాను కోవాలని లేని పక్షంలో పార్లమెంట్ ఎన్నికలలో దేశ ప్రజలు తగిన గుణపాఠం చెప్పుతారని హెచ్చరించారు. ఈ ఆందోళన లో సిపిఎం మండల నాయకులు ఇమ్మడి గోవింద్, భాగం లోకేశ్వరరావు,బొబ్బా ఉపేందర్ రెడ్డి, ఎస్ కె.మౌలానా, జి.వీరభద్రం, ఎస్.నాగరాజు, మల్లయ్య, సర్వర్, కోటయ్య తదితరులు ఉన్నారు.

## సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి



కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి: బంజారా గిరిజనుల పోరాట యోధుడు సేవాలాల్ జయంతి ఫిబ్రవరి 15 ను సెలవు దినంగా ప్రకటించాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీరాం నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ గిరిజన సంఘం మహబూబాబాద్ జిల్లా విస్తృతస్థాయి సమావేశం గురువారం నాడు పట్టణంలోని జగన్నాథ భవన్లో బానోత్ వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీరాం నాయక్, రాష్ట్ర సహాయ కార్యదర్శి భూక్యా వీరభద్రం హాజరై ప్రసంగించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సేవాలాల్ జయంతి సెలవు దినంగా ప్రకటిస్తామని చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించిన వాటికి సంబంధించిన నిధులను విడుదల చేయడంలో జాప్యం జరిగిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో భూక్యా హరి,ఎంకిషన్, బి.రేద్యా, ప్రవీణ్,రోజా, అశ్విని,దేవా, గుగులోత్ రెడ్డి, సాయికుమార్, పూల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా నూతన కమిటీ ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా బానోత్ వెంకన్న, కార్యదర్శిగా భూక్య హరి నాయక్, ఉపాధ్యక్షులు సహాయ కార్యదర్శులుగా మాలోత్ కిషన్, బానోత్ సీతారాం, మాళోత్ శాంతి కుమార్, గూగులోత్ సుధాకర్,దన్ వన్ రోజా లతోపాటు 26 మందితో జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## దారా నాగరత్నమ్మకు మల్లు నందిని నివాళులు



మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి: గురువారం ఉదయం కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు తల్లి దారా నాగరత్నమ్మ మరణించారని తెలిసి వారి నివాసంలో దారా నాగరత్నమ్మ భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక ప్రణాళిక విద్యుత్ శాఖల మంత్రి భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ ఖమ్మం పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు లిమల్లు నందినివిక్రమార్క అనంతరం దారా బాలరాజు ని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, రంగా హనుమంతరావు, కర్నాటి రామారావు, పాటిబండ్ల సత్యబాబు, తన్నీరు రామకృష్ణ, బిట్రా వుద్దండయ్య వివిధ హెూదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# సిహెచ్ సిలో వైద్య సిబ్బందిని కొనసాగించాలి



కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి: స్థానిక సిహెచ్ సి హాస్పిటల్ లో విధులు నిర్వహిస్తున్న వైద్యులు, వైద్య సిబ్బందిని ప్రభుత్వం జిల్లా ఆస్పత్రికి అటాచ్మెంట్ చేయడం ఉపసంహరించుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ కోరారు. స్థానిక సిహెచ్ హాస్పిటల్ కు వర్క్ ఆర్డర్ పై వచ్చి గత కొన్ని సంవత్సరాలు గా విధులు నిర్వహిస్తున్న వైద్యులు, వైద్య సిబ్బందిని ప్రభుత్వం వెనకకు పిలిచి జిల్లా హాస్పిటల్ కు ఎటాచ్ మెంట్ చేయడాన్ని నిరసిస్తూ హాస్పిటల్ ఎదుట సిపిఎం, ప్రజా సంఘాల అధ్వర్యంలో గురువారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మండల కేంద్రం లో 5 కోట్ల రూపాయల వ్యయంతో 30 పడకల ఆసుపత్రి ని అన్ని వసతులతో నిర్మాణం చేశారని గత కొన్ని సంవత్సరాల నుండి అన్ని విభాగాల వైద్యులు, సిబ్బందిని నియమించి మండల ప్రజలకు నిరంతరం వైద్యసేవలు అందించారని చెప్పారు. ఇప్పటి వరకు అన్ని రకాల వైద్యులతో రోగులకు సేవలు అందిస్తూ ప్రజలకు ప్రభుత్వ వైద్యం పట్ల నమ్మకం కలిగిన నేపథ్యంలో మరలా వైద్యులు, సిబ్బందిని వెనక్కి పిలవడంతో ఉన్న కొద్ది మంది వైపు సిబ్బంది ద్వారా పేదలకు ప్రభుత్వ వైద్యం అందని పరిస్థితి నెలకొందని ఆవేదన వెలిబుచ్చారు. వైద్య విధాన పరిషత్ గా అప్ గ్రేడ్ అయి అన్ని మౌలిక సదుపాయాలు, వైద్య పరికరాలతో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలకు సౌకర్యం గా ఉన్న హాస్పిటల్ ను 50 పడకల ఆసుపత్రి గా అప్ గ్రేడ్ చేయాలని,పోస్టు మార్టమ్ గదిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మండలంలో సుమారుగా 50 వేలకు పైగా ఉన్న జనాభా ను దృష్టి లో ఉంచుకుని ఆస్పత్రి లో గైనకాలజీ, పిడియాట్రిక్, ఆర్థోప్సిన్, చెస్ట్, ఈ ఎన్ టి, కిడ్నీ,గుండె తదితర చికిత్సలకు ప్రత్యేక వైద్యులను,సరిపడ సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళన లో సిపిఎం నాయకులు ఇమ్మడి గోవింద్, భాగం లోకేశ్వరరావు, బి.ఉపేందర్ రెడ్డి, ఎస్.నాగేంద్ర పవన్ కుమార్, జీ.వీరభద్రం,మల్లయ్య, రమేష్, వెంకటేశ్వర్లు, సర్వర్, కోటయ్య, ప్రవీణ్ కుమార్, రోగులు తదితరులు ఉన్నారు.

## అపన్న హస్తం కోసం కిడ్నీ బాధితురాలు ఎదురుచూపు



కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి: గార్ల మండలంలోని పాత పోచారం గ్రామానికి చెందిన మలికంటి శ్రీనివాస్ భార్య శ్రీమతి మలికంటి నీలమ్మ గారి రెండు కిడ్నీలు ఇన్ఫెక్షన్ అయ్యాయి ప్రస్తుతం ఖమ్మంలోనే ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స జరుగుతుంది మెరుగైన చికిత్స కోసం హైదరాబాదులోనే కిమ్స్ ఆసుపత్రికి తీసుకెళ్తున్నారు, మరుగైన చికిత్స కోసం ?:5,00,000 ఐదు లక్షల వరకు ఖర్చు అవుతుందని డాక్టర్లు చెబుతున్నారని శ్రీనివాస్ తెలిపారు,నిరుపేద కుటుంబానికి చెందిన మలికంటి శ్రీనివాస్ అయ్యప్ప స్వామి భక్తుడు, 19 సార్లు మాలధారణ చేశారు, అయోధ్యలోని బబ్రి మసీద్ కూల్చివేతలు కర సేవకుడిగా పాల్గొన్నారు ఇలాంటి భక్తుడికి ఇంత పెద్ద కష్టం రావటం బాధాకరమైన విషయం తెలుపుతున్నారు, దాతలు ఎవరైనా ఉంటే మలికంటి శ్రీనివాస్ అల్లుడు ఎస్ శివకుమార్: 9989189694 గల నెంబర్ కి ఫోన్ పే గూగుల్ పే చేయగలరని, శ్రీనివాస్ తన భార్య ప్రాణాలు కాపాడాలని అందరిని వేడుకుంటున్నారు.

# అక్రిడేషన్ కార్డ్‌తో సంబంధం లేకుండా జర్నలిస్టులకు ఉచిత వైద్యసేవలు అందేలా కృషి: ప్రొఫెసర్ కోదండరాం



**కెరటం న్యూస్ ఖమ్మం :** విద్య,వైద్యం వంటి కనీస అవసరాలు కూడా లేక జర్నలిస్టులు అనేక అవస్థలు పడుతున్నారని జనసమితి వ్యవస్థాపకులు తెలంగాణా సాధకుడు, శాసనమండలి సభ్యులుగా ఇటీవలే నామినేట్ అయిన కోదండరాం అన్నారు. డిజెఎఫ్ జాతీయ మహాసభ కు ముఖ్య అతిథి గా విచ్చే సిన ఆయన జర్నలిస్టుల సమస్యలపై స్పందించా రు.జర్నలిస్టుల పై ప్రభుత్వా లు సానుకూలంగా ఉండాల న్నారు. వారికి విద్య వైద్యం తో పాటు వారికి నివాస యోగ్య మైన స్థలాల కేటాయింపులు జరగాల్సి ఉందన్నా రు.కార్పోరేట్ విద్యాల యాలలో జర్నలిస్టులకు 50 శాతం రాయితీ ఇప్పటికే అమలు లో ఉన్నదని కానీ అది కూడా సరిగా అమలు కావటం లేదన్న విషయాలు నా దృష్టికి వచ్చాయని వాటి ప్రామాణికతలలో కూడా మరింత వెసులుబాటు కలిగేలా ప్రయత్నం చేయాల న్నారు. అలాగే ఎక్రిడేషన్ తో సంబంధం లేకుండా జర్నలిస్టులకు ఉచితంగా వైద్య సేవలు అందేలా కృషి చేద్దామన్నారు.ఈ మేరకు తగిన ప్రతిపాదనను తన వద్దకు తీసుకు వస్తే సంబం ధిత ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకు వెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తా నని హామీఇచ్చారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో సానుకూలంగా ఉందని త్వరిత గతిన జర్నలిస్టులకు మంచి జరుగుతున్నదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

# మండ్రాజుపల్లిలో మినీ మేడారం



- **సమ్మక్క సారలమ్మ వనదేవతలకు భక్తుల మొక్కులు**
- **వేలాదిమందికి అన్నదానం**

**నేలకొండపల్లి:** మండలంలోని మండ్రాజు పల్లి గ్రామంలో గురువారం మినీ మేడారం జాతర ఘనంగా జరిగింది. గ్రామానికి చెందిన రచ్చ లక్ష్మి (దేవుడమ్మ) రాంబాబు దంపతుల స్వగృహంలో ఏర్పాటు చేసిన సమ్మక్క సారలమ్మ వనదేవతలు గద్దెకు చేరుకోవడంతో వేలాదిమంది భక్తులు మొక్కులు చెల్లించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.గత మంగళవారం ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవాన్ని, బుధవారం ముత్యాలమ్మ తల్లి బోనాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం వేలాది మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# నెలాఖరులోగా ఇకేవైసి ప్రక్రియ పూర్తి చేయాలి

## అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్

**ఖమ్మం, ఫిబ్రవరి 8:** ఈ నెలాఖరులోగా ఇకేవైసి ప్రక్రియ వంద శాతం పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు. గురువారం నూతన కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో అధికారులతో ఇకేవైసి నమోదుపై అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటి వరకు 70 శాతం ఇకేవైసి నమోదు చేసుకున్నట్లు తెలిపారు. తక్కువ నమోదులు ఉన్న మండలాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పౌరసరఫరాల డిటీలు ఆయా రేషన్ డీలర్లతో సమావేశమై ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఇకేవైసి నమోదుకు రేషన్ కార్డు లబ్ధిదారులు, కుటుంబ సభ్యులు ఆయా రేషన్ డీలర్ వద్దే కాకుండా, వారు ఉన్న ప్రాంతానికి దగ్గరలో ఉన్న ఏ రేషన్ డీలర్ వద్దయినా, రేషన్ కార్డు నెంబరుతో ఇకేవైసి పూర్తి చేసుకోవచ్చన్నారు. వంద శాతం ఇకేవైసి పూర్తికి పౌరసరఫరాల డిటీలు బాధ్యత తీసుకోవాలన్నారు. ఇకేవైసి నమోదుకు ఈ నెలాఖరు గడువు ఉన్నట్లు, గడువును పొడిగించేది లేదని, ఈ అవకాశాన్ని రేషన్ కార్డు లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ సమీక్ష లో జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శ్రీలత, సివిల్ సప్లయిస్ డిటీలు సురేందర్, సత్యనారాయణ, రామ్ చందర్, విజయ్ బాబు, నిస్సార్, ఆర్ ఐ లు తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ ట్యాంక్ ఎక్కిన గోల్డ్ స్కీం బాధితులు

## న్యాయం జరిగే వరకూ దిగేది లేదు

**నేలకొండపల్లి :** గోల్డ్ స్కీం పేరుతో తమ వద్ద ప్రతి నెల డబ్బులు కట్టించుకుని చివరకు చేతులెత్తేసి సుమారు 15 లక్షల రూపాయలు మోసం చేశారని బాధితులు మంచినీటి ట్యాంక్ ఎక్కి తమకు న్యాయం చేయాలంటూ నిరసన వ్యక్తం చేసిన ఘటన గురువారం మండలంలోని గువ్వలగూడెం గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన బాధితులు మందడపు చంద్రకళ ముప్పాళ్ళ ఉపేందర్ మల్లెల పార్వతి తెలిపిన వివరాలు ప్రకారం గ్రామానికి చెందిన వేముల రంగయ్య అలియాస్ పాలడుగు రంగయ్య ఆర్మీలో రిటైర్ ఉద్యోగి. గ్రామానికి చెందిన కొంతమంది మహిళలు, పురుషుల నుండి గత ఏడాదిగా గోల్డ్ స్కీం పేరుతో ప్రతి నెల డబ్బులు వసూలు చేసినట్లు తెలిపారు. ప్రతి నెల డబ్బులు చెల్లించినందుకు ప్రతిఫలంగా ఆకర్షణమైన బంగారాన్ని అందించనున్నట్లు



తెలిపారన్నారు. దీంతో ఆరుగాలం రెక్కలు ముక్కలు చేసుకుంటూ రూపాయి రూపాయి పోగేసి సంపాదించిన సొమ్మును బంగారంపై ఉన్న మోజుతో గోల్డ్ స్కీం పేరుతో నెల నెల చెల్లించినట్లు తెలిపారు. డబ్బులు చెల్లించి ఏడాది గడుస్తున్నా బంగారం ఇవ్వకపోవడంతో బాధితులు రంగయ్యను నిలదీశామన్నారు. గోల్డ్ స్కీం యజమాని ఐపి పెట్టారంటూ తానేమీ చేయలేనంటూ చేతులెత్తేయడంతో తీవ్ర ఆందోళనకు లోనయ్యామని బాధితులు తెలిపారు. తాము ఆరుగాలం కష్టపడి ప్రతినెల చెల్లించిన సొమ్మును తిరిగి తక్షణమే తమకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ స్థానిక మంచినీటి ట్యాంకు ఎక్కి నిరసన వ్యక్తం చేసినట్లు తెలిపారు. తమకు న్యాయం జరిగే వరకు వాటర్ ట్యాంక్ దిగబోము అంటూ భీష్మించుకుని నిరసన వ్యక్తం చేసామన్నారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై బి సతీష్ ఘటన స్థలానికి చేరుకుని ఇరువురిని పోలీస్ స్టేషన్ కు తరలించి న్యాయం చేస్తామని చెప్పడంతో ఆందోళన విరమించారు.

# ఎస్.ఎఫ్.ఐ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం అభినందనీయం



**నేలకొండపల్లి :** భారత విద్యార్థి ఫెడరేషన్ (%ఫెఫీ×%) విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీసేందుకు, భయాన్ని తగ్గించేందుకు యస్.యఫ్.ఐ టాలెంట్ టెస్ట్ ఉపయోగపడుతుందని నేలకొండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ అన్నారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల బృందం ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పోనుకుల సుధాకర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న పదవ తరగతి విద్యార్థులు యస్.యఫ్.ఐ టాలెంట్ టెస్ట్ ను పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పట్టణ, మండల స్థాయిలో ఈనెల15వ తేదీ నుండి 17 వరకు పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ ఆయా పాఠశాలల్లో నిర్వహిస్తామని తెలిపారు. ఉద్యమాలతో పాటు విద్యార్థులకు టాలెంట్ టెస్ట్‌లు నిర్వహించడం ద్వారా వారిలో ఉన్న సృజనాత్మకతను వెలికితీయడం తోపాటు పరీక్షలపై వారికున్న భయాన్ని తొలగించేందుకు దోహదం చేస్తుందన్నారు. జిల్లా వ్యాప్తంగా SFI గత 25 ఏళ్లుగా ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షలకు ధీటుగా టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నా మన్నారు. పట్టణ, మండల స్థాయిలో మండలానికి టాప్ ఐదుగురిని ఎంపిక చేసి, జిల్లా స్థాయి టెస్ట్ నిర్వహిస్తామని తెలిపారు. వారి సిల బస్ నుండే 100 మార్కులకు ఆల్ఫాబెట్ రూపంలో అన్ని సబ్జెక్టులు ఈ ప్రశ్న పత్రంలో ఉంటాయని విద్యార్థులకు చాలా ముఖ్యమై నటువంటి ప్రశ్నలను మాత్రమే ఈ పరీక్ష పత్రాల్లో ఇస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు చెరుకుపల్లి రాజు, ఎస్.కె మౌలానా, హరీష్, గణేష్, సలీం తదితరులు పాల్గొన్నారు.

# బతికినంత కాలం విలువలతో జీవించారు

- **తొట్టెంపూడి వెంకట సుబ్బారావు సంస్మరణ సభలో ఎంపీ నామ నాగేశ్వరరావు నివాళి**

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్:** పుట్టిన వారు గిట్టక తప్పదు కానీ తన మామ తొట్టెంపూడి వెంకట సుబ్బారావు బతికినంత కాలం ఎంతో విలువలతో జీవించిన గొప్ప వ్యక్తి అని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు కొనియాడా రు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సుబ్బారావు సంస్మరణ సభ గురువారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ఓ హోటల్ కాన్ఫరెన్స్ హాలులో జరగగా ఎంపీ నామ నాగేశ్వరరావు పాల్గొని, సుబ్బారావు చిత్ర పటానికి పూల మాల వేసి, శ్రద్ధాంజలి ఘటించి, నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ సుబ్బారావు అందించిన సేవలను, ఆయన గొప్ప వ్యక్తిత్వాన్ని వివరించారు. నా మామ అని కాదు గానీ సుబ్బారావు చాలా గొప్ప వ్యక్తి.. బతికినంత కాలం విలువలతోనే జీవించారు.. ఇటువంటి వ్యక్తులు ప్రస్తుత సమాజంలో చాలా అరుదుగా కనిపిస్తారని నామ నాగేశ్వరరావు చెప్పారు. తన జీవితంలో ఎంతో మందిని చూశాను.. కానీ సుబ్బారావు గారు లాంటి వ్యక్తిత్వం.. మనస్తత్వం ఉన్న వారిని చూడడం చాలా అరుదుగానే భావిస్తున్నా నని అన్నారు. ఏమీ ఆశించే మనిషికాదు.. లండన్ లో చదువుకుని ఇక్కడి కి వచ్చి ప్రొఫెసర్ అయిన తర్వాత ఆయన ఎంతో మంది పీ హెచ్ డీ విద్యార్థులను తయారు చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ, అధికార, అనధికార ప్రముఖులు తో పాటు నల్లమల వెంకటేశ్వరరావు , తాళ్లూరి జీవన్, కోనేరు చిన్ని , కనకమేడల సత్యనారాయణ , బాణాల వెంకటేశ్వరరావు ,చిత్తారు సింహాద్రి యాదవ్ , మోరంపూడి ప్రసాద్ , వాకదాని కోటేశ్వరరావు , చీకటి రాంబాబు , రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొని, సుబ్బారావు మృతికి సంతాపం తెలిపి, నివాళులర్పించారు.

# నేలకొండపల్లిలో అర్ధరాత్రి పోలీసుల హైడ్రామా

నేలకొండపల్లి కెరటం న్యూస్: పోలీసులు అత్యుత్సాహంతో బిఆర్ఎస్ నేత విషయంలో చేసిన హైడ్రామా ఆ పార్టీ శ్రేణులకు తీవ్ర ఆగ్రహం కలిగించింది. ఫలితంగా నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ ను బుధవారం అర్ధరాత్రి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ముట్టడించారు. పోలీసులు తమ నాయకుడిని అక్రమంగా అరెస్టు చేశారంటూ టిఆర్ఎస్ శ్రేణులు ఆందోళనతో చేసిన నినాదాలతో పోలీస్ స్టేషన్ పరిసరాలు దద్దరిల్లిపోయాయి. ఒక దశలో టిఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహంతో పోలీస్ స్టేషన్లోకి చొచ్చుకుని వెళ్లి ఆందోళన ఉధృతం చేశారు. బుధవారం అర్ధరాత్రి 12:30 గంటల నుండి గురువారం తెల్లవారుజామున నాలుగున్నర గంటలకు వరకు దాదాపు నాలుగు గంటల పాటు బిఆర్ఎస్ శ్రేణులు ఆందోళన కొనసాగించారు. దీనికి సంబంధించిన వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలోని జీళ్ళచెరువు గ్రామంలోని వెంకటేశ్వరస్వామి దేవాలయానికి చెందిన దేవుడు మాన్యం భూముల అక్రమం మట్టి తవ్వకాలలో బిఆర్ఎస్ నాయకుడు, డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్ కీలకపాత్ర పోషించారనే అభియోగంతో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. జీళ్ళచెరువు గ్రామం నుండి ఇంటూరి శేఖర్ ను అక్రమంగా అదుపులోకి



తీసుకున్న పోలీసులు అక్కడి నుండి ఖమ్మం నగరంలోని పాత సిపి ఆఫీస్ కు తరలించి తిరిగి అక్కడ నుండి నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారని టిఆర్ఎస్ శ్రేణులు చెబుతున్నారు. పోలీసులు అత్యుత్సాహంతో అర్ధరాత్రి బిఆర్ఎస్ నేత ఇంటూరి శేఖర్ ను నేలకొండపల్లి పోలీస్ స్టేషన్లో నిర్బంధించారనే సమాచారంతో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, నేలకొండపల్లి మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, ఖమ్మం రూరల్ మండలం టిఆర్ఎస్ అధ్యక్షుడు బెల్లం వేణులతో పాటు టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ కు తరలివచ్చి ఆందోళన కొనసాగించారు. అక్రమంగా ఇంటూరి శేఖర్ ను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మరో ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిసింది. టిఆర్ఎస్ నేత ఇంటూరి శేఖర్ ను ఎందుకు అరెస్టు చేశారంటూ జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్ పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. చివరికి ఇంటూరు శేఖర్ పై పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణంలో స్థానిక విలేకరులతో బిఆర్ఎస్ అధ్యక్షుడు ఎమ్మెల్సీ తాత మధుసూదన్ మాట్లాడారు పోలీసులు ఇంటూరి శేఖర్ ను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం టిఆర్ఎస్ అభ్యర్థి కందాల ఉపేందర్ రెడ్డికి మద్దతుగా పనిచేసిన బిఆర్ఎస్ నాయకులపై పోలీసులు అక్రమంగా కేసులు పెడుతున్నారని ఆయన ఆరోపించారు. అధికారం శాశ్వతం అనే భ్రమలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారని, అధికారులకు ఇష్టం లేకపోయినా అరెస్టులు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. టెర్రరిస్టులను మాదిరిగా అర్ధరాత్రి అరెస్టు చేస్తున్నారని ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు. అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులకు అడుగులకు మడుగులొత్తే అధికారులు భవిష్యత్తులో ఇబ్బంది పడతారని ఆయన చెప్పారు. ముందుగా అరెస్ట్ వారెంట్ (నోటీసులు) ఇవ్వకుండా అరెస్టు చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. అధికారం శాశ్వతం అనే అనుకునే కాంగ్రెస్ నాయకులకు భవిష్యత్తులో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు.

# అక్రమ అరెస్టులతో బిఆర్ఎస్‌ను అడ్డుకోలేరు

- కేసులు పెడితే సహించేదే లేదు..
- ప్రతి పార్టీ కుటుంబ సభ్యులకి BRS పార్టీ జిల్లా నాయకత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుంది..
- అధికార పార్టీ ఒత్తిళ్లకు తలొగ్గుతున్న పోలీసు వ్యవస్థ..
- ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర, కందాళ





ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్
ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ లో ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ ఆధ్వర్యంలో జరిగిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, కందాల ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ నేతలపై తప్పుడు కేసులు నమోదు చేసి అక్రమంగా అరెస్టు చేసి అధికార పార్టీ నేతలు రాక్షస ఆనందం పొందడం పట్ల తీవ్రంగా ఖండించారు. అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లతో పోలీసులు బిఆర్ఎస్ పార్టీ నాయకులను అక్రమంగా అర్ధరాత్రి ఎటువంటి నోటీసులు లేకుండా అరెస్టు చేయడం కక్ష సాధింపు కాదా ? అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీ నాయకుడు ఇంటికి శేఖర్ అక్రమ అరెస్టును వారు తీవ్రంగా ఖండించారు. అరెస్టు జరిగిన తర్వాత జరిగిన పరిణామాలు చూస్తే బిఆర్ఎస్ పార్టీ నేతలపై పెద్ద ఎత్తున కుట్ర చేసేందుకు అధికార పార్టీ ఆలోచనలతో ఉన్న విషయం తేలిపోయిందన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో గత సంస్కృతికి భిన్నంగా ప్రతిపక్ష నాయకులను లక్ష్యం చేసుకొని బురద జల్లడం విచారకరమని తెలిపారు. BRS పార్టీ నాయకుల పై జరుగుతున్న అక్రమంగా కేసులపై జిల్లా పార్టీ అధ్యక్షుడిగా స్పందించిన తాతా మధుసూదన్ పై తప్పుడు ప్రచారాలతో బురద జల్లడం కాంగ్రెస్ పార్టీ నాయకుల విజ్ఞతకే నిదర్శనం అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులపై అక్రమ కేసులు పెట్టి నాయకులను, కార్యకర్తలను నిర్వీర్యం చేయాలని అధికార పార్టీ ఆలోచన పగటి కలగానే మిగిలిపోతుందని హెచ్చరించారు. ఖమ్మం జిల్లాలో ఏ నాయకుడి పైన, ఏ కార్యకర్తపై నైనా అధికారంలో ఉన్నాము కదా అని కాంగ్రెస్ పార్టీ నాయకులు తప్పుడు కేసులు బనాయించి ఇబ్బంది పెట్టాలని చూస్తే ఎంతటి పోరాటమైనా చేసి పార్టీ కుటుంబ సభ్యులను జిల్లా పార్టీ నాయకత్వం కాపాడుకుంటుందని కార్యకర్తలకు ధైర్యం చెప్పారు. అబద్ధపు బూటకపు ప్రచారాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంపై ఫోకస్ పెట్టాలని, జరుగుతున్న పరిణామాలను తెలంగాణ ప్రజలు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారని రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నేతలకు కనువిప్పు కలిగే విధంగా ఫలితాలు ఉండబోతాయని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ఈ నెల 13వ తేదీన నల్గొండ జిల్లాలో జరుగుతున్న చలో నల్గొండ భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి బ్యాంక్ చైర్మన్ కూరాకుల నాగభూషణం, తెలంగాణ ఉద్యమకారులు ఉప్పల వెంకటరమణ, రూరల్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు, ఎంపీటీసీ వై ప్రసాద్, మండల అధ్యక్షుడు వీరన్న, చామకూరి రాజు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మీ ఉడత ఊపులకు బీఆర్ఎస్ భయపడదు..

- కాంగ్రెస్‌పై ఎమ్మెల్సీ తాతా మధు ఫైర్
- బీఆర్ఎస్ నాయకుల అరెస్టు కు నిరసనగా నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళనకు దిగిన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధు
- ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చింది అరాచకాలు చెయ్యడానికి కాదు
- అర్ధరాత్రి అరెస్టులు చెయ్యడానికి వాళ్లేమైనా టెర్రరిస్టులా..?
- మీలాంటి దగుల్బాజీలు బీఆర్ఎస్‌ను ఏమీ చెయ్యలేరు..
- పోలీసుల నోటి దురుసుపై జిల్లా సీపీ స్పందించాలి
- నాడు వైఎస్ఆర్, టీడీపీలే కేసీఆర్‌ను ఏమీ చెయ్యలేకపోయాయి..

నేలకొండపల్లి(ఖమ్మం), కెరటం న్యూస్: 'మీ ఉడత ఊపులకు బీఆర్ఎస్ భయపడదు..ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చింది అరాచకాలు చెయ్యడానికి కాదు.. అర్ధరాత్రి అరెస్టులు చెయ్యడానికి వాళ్లేమైనా టెర్రరిస్టులా.. మీలాంటి దగుల్బాజీలు బీఆర్ఎస్‌ను ఏమీ చెయ్యలేరు.. పోలీసుల నోటి దురుసుపై జిల్లా సీపీ స్పందించాలి.. నాడు వైఎస్ఆర్, టీడీపీలే కేసీఆర్‌ను ఏమీ చెయ్యలేకపోయాయి..' అంటూ ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ హెచ్చరించారు. పాలేరు నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకుడు, డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, తదితరులను బుధవారం అర్ధరాత్రి పోలీసులు అరెస్టు చెయ్యడాన్ని తప్పుపడుతూ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ కొండపల్లి పోలీస్ స్టేషన్ ఎదట ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నాయకులను, జీళ్లచెరువు దేవస్థానం ట్రస్టీలను అర్ధరాత్రి అరెస్టులు చేసి పోలీసు స్టేషన్లలో తిప్పడానికి వారేమైనా టెర్రరిస్టులా..? లేక నిషేధిత సంస్థల్లో పనిచేసే వ్యక్తులా..? అని ప్రశ్నించారు. దొమ్మి చేశారా? లేక పోలీసు ఠాణాలో ఏమైనా ఎత్తుకొచ్చారా..? ఈ మంత్రి ఇంట్లో ఏమైనా ఎత్తుకెళ్లారా..? అని పోలీసులను ప్రశ్నించారు. కాంగ్రెస్ కు ప్రజలు అధికారం ఇచ్చింది సేవ చెయ్యడానికి కానీ, ప్రజలను వేధించడానికో, ఇంకొకరిపై పెత్తనం చెలాయించడానికో కాదన్నారు. ఈ అధికారం శాశ్వతమని మీరేమైనా భ్రమల్లో ఉంటే అది కాంగ్రెస్ మంత్రులు, నాయకుల పొరపాటన్నారు. ఖమ్మం జిల్లాలో చాలా మంది మంత్రులు, కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు పనిచేశారనీ, వాళ్లందరూ ఏనాడూ ప్రజలను హింసించలేదన్నారు. మీలాగా అరాచకాలకు పాల్పడలేదన్నారు. మీ ఉడత ఊపులకు ఎవడూ భయపడరని అన్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకొచ్చిన పార్టీ, మీ కన్నా ముందు చాలా మంది నాడు వైఎస్ఆర్, టీడీలు లాంటి వారు బీఆర్ఎస్‌ను చంపేయాలని విశ్వప్రయత్నాలు చేసి విఫలమయ్యారని తాతా మధు గుర్తుచేశారు. కేసీఆర్‌ను అడ్డుకోవడం ఎవరి వల్లా కాదన్నారు.

**తప్పుడు కేసులు పెట్టొద్దని పోలీసులకు విజ్ఞప్తి చేస్తున్నాం...**

గడిచిన పదేండ్ల కాలంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో ఇదే పోలీసు అధికారులు తమ విధులు నిర్వర్తించారు. కానీ మే మెన్నడూ వారిపై ఫలానా వ్యక్తిపై తప్పుడు కేసులు పెట్టాలనీ, హింసించాలని ఆదేశించలేదని ఎమ్మెల్సీ తాతా మధు అన్నారు. కానీ నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన అతి కొద్ది రోజుల్లోనే తప్పుడు కేసులు పెట్టి దళితులను నోటికొచ్చినట్టు తిట్టడం దారుణమన్నారు. జీళ్లచెరువు దళితులపై పోలీసుల నోటి దురుసుపై సీపీ జోక్యం చేసుకోవాలన్నారు. పక్క రాష్ట్రం పాలకుల మాదిరిగా సైకోలుగా వ్యవహరించవద్దని కాంగ్రెస్ నేతలకు హితవు పలికారు. ఖమ్మం జిల్లాతో పాటు పాలేరు నియోజకవర్గ ప్రజలు చాలా చైతన్య వంతమైన వారని మీ ఆటలు పాలేరు ప్రజల ముందు సాగవని తాతా మధు హెచ్చరించారు. ఇలాంటి దగుల్బాజీ రాజకీయాలను ప్రజలు తిప్పికొడతారని అన్నారు. రాబోవు రోజుల్లో ప్రజలు కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెపుతారని బీఆర్ఎస్ అధ్యక్షులు హితవుపలికారు. ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ వెంట బీఆర్ఎస్ నాయకులు బెల్లం వేణు, ఉన్నం బ్రహ్మయ్య, ముత్యాల అప్పారావు, ఆసిఫ్ తదితరులు ఉన్నారు.